


షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 15 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



# సైబర్ మోసగాళ్ల వలలో మెట్ పల్లికి చెందిన ప్రముఖ వైద్యుడు..

**బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరు తో భారీ సైబర్ మోసం..**
**సైబర్ క్రైమ్, జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో స్పెషల్ ఆపరేషన్..**
**ముగ్గురు సైబర్ క్రిమినల్స్ అరెస్ట్..**
**ఫేక్ ట్రేడింగ్ యాప్ ల మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండండి..**

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి నవంబరు 14**వివరాల్లోకి వెళితే 2,నెలల క్రితం జగిత్యాల జిల్లాలోని మెట్ పల్లి కి చెందిన ఒక వైద్యుడు స్టాక్ మార్కెట్ బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో సైబర్ నిందితులు వైద్యుడు ఖాతా నుంచి 69 లక్షల రూపాయలు కాజేశారు. తాను మోసపోయానని విషయం తెలుసుకున్న వైద్యుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు సదరు వైద్యుడు ఇచ్చిన పిర్యాదు మేరకు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ ఐపిఎస్ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డిఎస్పీ రాములు ఆధ్వర్యంలో డీ4సి డి.ఎస్.పి వెంకట రంగారెడ్డి నేతృత్వంలోని ఏడుగురు స్పెషల్ టీమ్ మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి, కోరుట్ల సీఐ సురేష్, మేడిపల్లి(ప)ఎస్సై శ్యామ్ రాజు, డీ4సి ఆర్. ఎస్సై దినేష్ కుమార్, మరియు కానిస్టేబుల్ (పి.సి) లు గంగిపిల్లి మహేష్, గాజుల రాజేందర్, పురుషోత్తం లు స్పెషల్ ఆపరేషన్ లో పోలీస్ బృందాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి లోతైన విచారణ మొదలు పెట్టిన, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని స్టాక్ మార్కెట్ బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరు సైబర్ మోసానికి పాల్పడిన నిందితులకు చెందిన బ్యాంక్ ఖాతాలను గుర్తించడం జరిగింది. అలాగే నిందితుల బ్యాంకు ఖాతాలను నిలుపుదల (ఫ్రీజ్) చేసి, అందులో నుండి వైద్యుడికి చెందిన పది లక్షల రూపాయలను గుర్తించి, మెట్ పల్లి కోర్టు నుండి ఉత్తర్వులు తీసుకొని, సంబంధిత నిందితుని బ్యాంకు ఖాతా నుండి వైద్యుడికి తిరిగి ఇయ్యడం జరిగింది. మరియు మరో 24 లక్షలను నిందితుని ఖాతాలలో గుర్తించి వాటిని ఫ్రీజ్ చేసి, కోర్ట్ ఉత్తర్వుల మేరకు బాధితుని కి తిరిగి ఇవ్వడానికి ప్రయత్నం జరుగుతున్నది. అలాగే ఈ యొక్క నిందితులు పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్, జలంధర్ లో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లి పక్క ప్రణాళికతో అదుపులోకి తీసుకోవడం జరిగింది. విచారణలో భాగంగా మొదటి నిందితుడు ఏ -1 సుమేష్ కపూర్,(36) జలందర్, పంజాబ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి వివిధ బ్యాంకులలో బ్రోకర్ గా పనిచేస్తూ అవసరం ఉన్న వారికి లోన్ ఇప్పుస్తూ వారి వద్ద నుండి కొంత కమిషన్ గా డబ్బులు తీసుకొని జీవిస్తాడు, రెండవ ఏ -2 రాజీవ్ సింగ్,(36) ఏ -3 బితిందర్ కుమార్ (37)వీరిద్దరూ ఇద్దరు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు గా గుర్తించిన పోలీసులు వీరిద్దరూ పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్ నందు ఆసియన్ న్యూట్రీషన్( కోళ్ళ ఫారం) కంపెనీ నందు సేల్స్ మేనేజర్ గా పని చేసే వారు. ఈ ముగ్గురు వారు చేసే జాబు వలన వచ్చే ఆదాయం వారి అవసరాలకి, జల్సాలకి సరిపోకపోవడంతో ఏదైనా పద్ధతిలో సులువుగా, తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అనుకున్నారు. ఈ క్రమం లో ముగ్గురు నిందితులకి పంజాబ్ రాష్ట్రం లోని జలంధర్ లో గల యూనియన్ బ్యాంకు నందు పనిచేసే నిందితుడు (ఏ-4) అర్జున్ చౌహాన్, జలంధర్, పంజాబ్ రాష్ట్రం అను అతనితో పరిచయం ఏర్పడగ, అర్జున్ చౌహాన్ వారి ముగ్గురికి మేము దేశవ్యాప్తంగా ప్రజలని బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసం చేసి వారి బ్యాంకు ఖాతాల నుండి డబ్బులని వేరే బ్యాంకు ఖాతా లకి మళ్ళించి, వాటిని వేరే దేశానికి పంపిస్తాం అని చెప్పి, అందుకు కావలసిన బ్యాంకు ఖాతాలను మీరు సమకుర్చితే, అట్టి ఖాతాలో వేసి ప్రజలని మోసం చేసి జమ అయే డబ్బుల నుండి రెండు శాంతం కమిషన్ గా డబ్బులు ఇస్తాము అని చెప్పగా, మొదటి ముగ్గురు నిందితులు ఇందుకు ఒప్పుకొని, మొదటి నిందితుడు సుమేష్ కపూర్ తన పేరు మీద (జె బి కన్స్ట్రక్షన్ కంపెనీ) పేరు మీద ఎస్ బ్యాంకు నందు కరెంటు ఖాతా తీయగా అందులో నిందితులు పట్టణానికి చెందినా వైద్యుడి యొక్క 24 లక్షల రూపాయలు జమ కాగా, నిందితుడు అర్జున్ చౌహాన్ సూచనా మేరకు అట్టి 24, లక్షల రూపాయలను నిందితుడు రాజీవ్ సింగ్ మరియు జతిందర్, నిందితుడు సుమేష్ కపూర్ బ్యాంకు ఖాతాలో నుండి అట్టి డబ్బులు విత్ డ్రా చేసి వేరే దేశంలో ఉండే నిందితుడు (ఏ-5) రాజ్, అనే వ్యక్తికి పంపినారు. ఇందుకు గాను నిందితుడు(%ూ%-5) 2 లక్షల రూపాయలు ముగ్గురు నిందితులకి కమిషన్ రూపంలో ఇవ్వగా, వారు అట్టి డబ్బులని వారి సొంత అవసరాలకి వాడుకున్నారు. ఈ విధంగా నిందితులు దేశ వ్యాప్తంగా చాల మంది ప్రజలని బిజినెస%ౌ



## విచారణకు స్వీకరించలేం

- వాట్సాప్‌ను బ్యాన్ చేయాలంటూ పిల్..
- తిరస్కరించిన సుప్రీం కోర్టు
- దేశ ప్రయోజనాలకు, భద్రతకు ఈ యాప్ ముప్పుగా మారిందని ఆరోపణ
- ఐటీ చట్టం - 2021 మార్గదర్శకాలకు కట్టుబడని వాట్సాప్‌పై నిషేధం విధించాలని పిటిషన్



## 2028లోనూ అమెరికా అధ్యక్ష రేసులో ఉంటా

- రెండోసారి ఇంకా బాధ్యతలే చేపట్టలేదు.. అప్పుడే మూడోసారి పోటీకి ట్రంప్ సై
- మీరు వద్దంటే మరోసారి అధ్యక్ష పదవికి పోటీ పడబోనన్న ట్రంప్
- మూడోసారి అధ్యక్ష పదవి చేపట్టాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి

## కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు

- మిడి మిడి జ్ఞానంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు: కిషన్ రెడ్డి
- తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయి




# గత పాలనలోనే విద్యారంగం నిర్లక్ష్యం



- "విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే ఊచలు లెక్కించాల్సి వస్తుంది"
- వచ్చే ఏడాదిలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు అందుబాటులోకి తెస్తాం
- బడ్జెట్‌లో 7 శాతంపైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది
- రాజకీయాల్లో యువతరం ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది
- తల్లిదండ్రులకు, చుట్టుపక్కలవారికి కులగణనపై అవగాహన కల్పించాలి

హైదరాబాద్


ప్రజాప్రభుత్వం విద్యకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే, ఊచలు లెక్కించాల్సి వస్తుందని హెచ్చరించారు. కులగణనపై అపోహలు తొలగించే బాధ్యత విద్యార్థులదేనన్న సీఎం రేవంత్ రెడ్డి, సంక్షేమ పథకాలు పెంచడానికే సమగ్ర సర్వే చేస్తున్నామని పునరుద్ఘాటించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. తాము అధికారంలో వచ్చాక విద్యాశాఖను బలోపేతం చేసే దిశగా అధిక నిధులు కేటాయించామని వివరించారు. అన్ని విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకంతో పాటు దేశంలో తొలిసారి - మిగతా3లో

## వామ్మో.. మరింత విషమంగా ఢిల్లీ వాయు కాలుష్యం

- ఏ స్థాయికి చేరిందంటే..
- రాజధానిలో మాత్రం ఏకంగా 500 స్థాయికి దగ్గరవుతుంది
- వాహనాల నుంచి వెలువడే పొగ కాలుష్యానికి ప్రధాన కారణం
- గాలి నాణ్యత మళ్లీ 'తీవ్ర' స్థాయికి చేరుకోవడంతో స్థానికులు భయాందోళన

# అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పా

- తనకు తెలిసిన అధికారి కాబట్టి నేను గతంలో అడిషనల్ ఎస్పీ తిరుపతన్నతో మాట్లాడాను.
- చిరుమర్తి లింగయ్య కీలక విషయాలు వెల్లడి..
- పోలీసుల ఎదుట హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫోరెన్సిక్ నివేదిక
- చిరుమర్తి లింగయ్యకు నోటీసులు పంపిన పోలీసులు
- జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో విచారణ



హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచారణ ముగిసింది. తిరుపతన్నతో మాట్లాడిన ఫోన్ కాల్స్‌పై హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు మాజీ ఎమ్మెల్యేను విచారించారు. ప్రస్తుత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం - మిగతా3లో

# సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణ పక్కాగా జరగాలి- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 14:** సమగ్ర కుటుంబ సర్వేలో ఏ ఒక్క ఇంటిని మినహాయించ కుండా పక్కాగా సర్వే నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నిర్వాహకులను ఆదేశించారు. గురువారం నర్సంపేట మునిసిపల్ పరిధిలోని 8 వ వార్డు లో,ఖానా పురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర కుటుంబ సర్వే ను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గణకులు కుటుంబ వివరాలు నమోదు చేస్తుండగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్వేలో ప్రతి ఎన్యూమరేటర్ సగటున 15 ఇండ్ల వివరాలు నమోదు చేయాలని అన్నారు. సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. సర్వే నమోదు వివరాలను క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్ లను ఆదేశించారు. మహాత్మా గాంధీ జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల సందర్శించిన కలెక్టర్ నర్సంపేట పర్యటన లో భాగంగా మండలం లోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్



మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల కోసం లక్ష్యాన్ని నిర్దేశించుకొని విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. లక్ష్యం లేని విద్యాభ్యాసం నిష్ప్రయోజనమని స్పష్టం చేశారు. ఆశయ సాధనకోసం ఉన్నతమైన లక్ష్యాలతో ప్రగతి పథంలో పయనించాలని విద్యార్థులకు పిలుపు ఇచ్చారు. వివిధ ప్రశ్నలు సంధిస్తూ విద్యార్థుల నుండి సమాధానం రాబడుతూ డాక్టర్ సత్య శారదా చేసిన ప్రసంగం అందరినీ అలరించింది.
జిల్లా స్థాయి షార్ట్ ఫుట్ లో సిల్వర్ పతకాన్ని సాధించిన రక్షిత విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తు లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీలో ఔషధాలను పరిశీలించారు. ఔషధాలు



ఏమైనా కొరత ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్లు సమయపాలన కచ్చితంగా పాటించాలని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్య కళాశాల వైద్య విద్యార్థుల హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించి బోధన గురించి ఆరా తీశారు. ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ కలెక్టర్ కు తెలుపగా, ఆఫ్ లైన్ తరగతులు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.
ఈ కార్యక్రమాల్లో జడ్పి సీఈఓ రామిరెడ్డి సిపిఓ గోవింద రాజన్ డి ఆర్డీఓ కౌసల్యాదేవి ఆర్డీఓ ఉమా రాణి ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్,మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి మునిసిపల్ కమిషనర్ జోనా తహశీల్దార్లు ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ మహిళా సభ్యురాలు కొడి మంజుల లొంగుబాటు

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 14:** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు, దండ కారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ సౌత్ సబ్ జోనల్ బ్యూరో గా పనిచేస్తున్న కొడి మంజుల (46) ఆలియాస్ నిర్మల వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట గురువారం లొంగిపోయింది. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడించారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని ఖానా పురం మండలం ,బుధరావుపేట గ్రామానికి చెందిన కొడి మంజుల ఆలియాస్ నిర్మల తన తండ్రి అప్పటి పీపుల్స్వార్ దళానికి సానుభూతి పరుడిగా పనిచేయడంతో అన్నయ్య కొడి కుమార స్వామి ఆలియాస్ ఆనంద్, దగ్గరి బంధువు కొడి వెంకన్న ఆలియాస్ గొపన్న నర్సంపేట దళ కమాండర్ గా పనిచేసి ఇరువురు ఎదురు కాల్పుల్లో మరణించారు. వీరి మరణంతో పాటు, పీపుల్స్ వార్ గ్రూప్ సిద్ధాంతాలకు ప్రభావితమైన కొడి మంజుల పదవ తరగతి లోనే తన చదువును మధ్యలోనే నిలిపివేసి 1994 సంవత్సరం, జనవరి నెలలో సిపిఐ(ఎం.ఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ నర్సంపేట దళంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళింది. అప్పటి నుండి కొడి మంజుల 1996 సంవత్సరంలో చేర్యాల దళంలో పనిచేగా, 1999 సంవత్సరంలో నర్సంపేట దళ కమాండర్ పెరం బుచ్చయ్య అలియాస్ సురేందర్ను వివాహం చేసుకుంది. ఇదే సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ గా బాధ్యతలు చేపట్టడంతో పాటు, కొడి మంజుల భర్త సురెందర్ 2000 సంవత్సరంలో పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

కొడి మంజుల 2001 సంవత్సరంలో మాచర్ల ఏసోబు ఆలియాస్ జగన్ సారథ్యంలో ప్రెస్ టీం ప్రొటెక్షన్ ప్లాటూన్ లో ఒక సంవత్సర కాలం పనిచేసి 2002 సంవత్సరంలో మహాదేవ్ పూర్ డిప్యూటీ దళ కమాండర్ గా పనిచేసి డివిజినల్ కమిటీ మెంబర్ కుకటి వెంకటి ఆలియాస్ రమేష్తో వివాహమయ్యింది. వైద్య చికిత్స కొసం మరో దళ




సభ్యురాలు తో కలిసి భూపాల్పల్లి ప్రాంతానికి వచ్చిన కొడి మంజులను భూపాల్పల్లి పోలీసులు 2002, డిసెంబర్ 24వ తేదిన అరెస్టు చేసి జైలు తరలించారు. 2004 జైలు నుండి విడుదలైన కొడి మంజుల మరో మారు తిరిగి పీపుల్స్వార్ గ్రూప్తో సంబంధాలు కొనసాగిస్తూ అజ్ఞాతంలోకి వెళ్ళి మహాదేవ్ పూర్ దళ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2005లో మహాదేవ్ పూర్ చేర్యాల, మహరాష్ట్ర సిరోంచ డిప్యూటీ కమాండర్ గా పనిచేసింది. 2007 లో మణుగూరు దళ కమాండర్ గా పనిచేస్తున్న కొడి మంజుల మావోయిస్టు పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ పరిధిలో ఏరియా కార్యదర్శి, వైద్య బృందానికి బాధ్యురాలిగా 2011 వరకు పనిచేసింది. 2012 దర్బా డివిజనల్ కమిటీ సభ్యురాలుగా పనిచేసి
మరోమారు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు 2017లో బస్తర్ డివిజనల్ కమిటీ సభ్యురాలిగా బదిలీ చేయడంతో పాటు, మెబైల్ పోలిటికల్ స్కూల్ బాధ్యురాలిగా పనిచేసి 2022లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా కొండి మంజుల బాధ్యతలు చేపట్టింది.

**కొడి మంజుల పాల్పడిన నేరాలు**

కొడిమంజల తెలంగాణ, ఛత్తీస్గడ్ ప్రాంతాల్లో పాల్పడిన నేరాల్లో ప్రధానంగా 2013 సంవత్సరంలో దర్బా డివిజన్ పరిధిలోని జీరంఘాటి ప్రాంతంలో పోలీసులపై మావోయిస్టులతో కలిసి చేసిన దాడి చేసి 27 మంది పోలీసులను హత్య చేసిన సంఘటన తో పాటు, చిట్యాల నర్సంపేట, ఏటూరు నాగారం, నెక్కొండ పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో కొడి మంజుల నిందితురాలు. 2021 సంవత్సరంలో కొవిడ్ కు గురవ్వడంతో పాటు, పలు ఆరోగ్య సమస్యల కారణంగా ఉద్యమంలో పాల్గొనడం లో శరీరం సహకరించక పొవడం అలాగే తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాల ద్వారా ప్రశాంత వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించాలని ఉద్దేశ్యంతో కొడి మంజుల లొంగిపోతున్నట్లుగా పోలీస్ కమీషనర్ ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన 20 లక్షల రూపాయల రివార్డు చెక్కును పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన కొడి మంజులకు అందజేసారు.

## మహాదేవ్ పూర్ జడ్పీ హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో బాలల దినోత్సవం




**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి నవంబరు 14:** మహాదేవ్ పూర్ జడ్పీ హెచ్ ఎస్ బాలికలు పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలతో పాటు పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మడక మధు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి జవహర్ లాల్ నెహ్రూ స్ఫూర్తితో మీరంతా ఉన్నత స్థానాలలో ఎదగడానికి కష్టపడి చదువుకోవాలన్నారు ఈ సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి మేధావులు

- ప్రశ్నించే తత్వం పెంపొంచే విద్యను అందించాలి
- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 14:** నేటి బాలలే రేపటి మేధావులు అవుతారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం భాగంగా మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి మరియు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ శాఖ గ్రంథాలయంలో గురువారం బాల బాలికలతో కలిసి బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతికి నిజమైన సంపద బాలలే కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాలను కోరారు.బావి భారత పౌరులను విద్యావంతులుగా ప్రయోజకులు గా ఉపాధ్యాయులు తీర్చి దిద్దాలని తెలిపారు. పోటీ ప్రపంచంలో పిల్లలపై ఒత్తిడి, వేధింపులు,దౌర్జన్యాలు,నిర్లక్ష్యం, అక్రమ రవాణ,వెట్టి చాకిరి లాంటివి ఆందోళన కలిగిస్తున్నాయని వాటిని కఠినంగా అరికట్టాలని కోరారు. బడుగు బలహీన వర్గాల బాలలకు అందరికీ ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరిచి పిల్లలను పేదరికం నుండి విముక్తి చేసి పౌష్టికాహారం లోపాన్ని అధిగమించడానికి మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని తెలిపారు. పిల్లలకు ప్రశ్నించే తత్వం విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అటెండర్ తాజుద్దీన్, సంధ వెంకటేష్,కృష్ణంరాజు,టీచర్ రేవతి ఎండి హైమద్ బాలరాజ్ అఖిమ్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు




**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 14:** నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఘనంగా స్వయం పరిపాల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోతురాజు రమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులై స్వయం పరిపాల దినోత్సవం కార్యక్రమం నిర్వహించుకున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆరెల్లి స్నేహాల్ మండల విద్యాధికారి గా తాళ్లపల్లి నికిత ప్రధానోపాధ్యాయులుగా ఎండి చాందిని 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుని ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తాము నేర్చుకున్న క్రమశిక్షణ విద్య తమ తోటి విద్యార్థులతో పంచుకో గా తమ నైపుణ్యాన్ని వెలుబుచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోతురాజు రమాదేవి మాట్లాడుతూ చదువులో రాణించడమే కాకుండా తమ విజ్ఞానంతో రేపటి ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజ సేవతో దేశ అభివృద్ధికి పాటుపడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.కిరణ్ ఏ. రవీందర్ బి. కల్పన ఫాతిమా కె. డానియల్ పాల్ పి సుధాకర్ ఎస్ ప్రతాప్ బి రఘుపతి ఏ ప్రభాకర్ పి వెంకటయ్య ,జి ఆండాలు ఎం అరుణ డి శ్రీలత ఎస్ వేణు ఏఏపిసి చైర్ పర్సన్ పొన్నం మహేశ్వరి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లాగచర్ల ఘటనలో కలెక్టర్ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

అడ్డ గూడూరు యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల పవన్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో అలజడులు సృష్టించాలనే ఏకైక లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భౌతిక దాడులకు దిగుతూ ఏకంగా ఐఏఎస్ అధికారుల పైనే దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మేకల పవన్ మాట్లాడుతూ.. పరిశ్రమలు తీసుకొస్తే స్థానికంగా అభివృద్ధి జరుగుతుందనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమలను ఎలాగైనా అడ్డుకోవాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏకంగా అధికారుల పైనే దాడులకు దిగడం అత్యంత హేయమైన చర్య అన్నారు.అధికారం పోయిందన్న అక్కసుతో మతి భ్రమించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ అంటే భారత రౌడీల సమితి గా మారి పోయిందంటూ ఎద్దేవా చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం నగరంలో మిర్చి రైతులకు బేడీలు వేసినప్పుడు హరీష్ రావు కేటీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు.ఎన్నికలప్పుడు రైతులను రెచ్చగొట్టి వాళ్ళ ఓట్లను దండు కోవడంలో బిఆర్ఎస్ నాయకులు ముందంజలో ఉంటారని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న అధికారుల పైన దాడులు చేయించి ప్రజాస్వామ్యాన్ని టిఆర్ఎస్ పార్టీ ఖూనీ చేసిందని అన్నారు. రైతుల గురించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే దయ్యాలు,వేదాలు వల్లించినట్లు ఉంటుందని తెలియజేశారు.అధికారుల మీద దాడి ఘటనలో పాల్గొన్న వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.

## మూసి పరివాహక ప్రాంత రైతులకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే సామేలు

చెక్ డ్యామ్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 14:** మూసీ నదిపై చెక్ డ్యాములు నిర్మించి మూసీ పరివాహక ప్రాంతాల రైతులకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యంమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు అన్నారు. అడ్డగూడూరు మండలం మానాయకుంట మూసీ నదిపై చెక్ డ్యాం నిర్మాణం కోసం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు నీటిపారుదుల సంబంధిత అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. మూసీ నదిపై చెక్ డ్యామ్ నిర్మించడం వల్ల నీరు నిల్వ ఉండి రైతులు వేలాది ఎకరాలకు సంవత్సరానికి మూడుసార్లు పంట పండించుకోవచ్చు అన్నారు. చెక్ డ్యాములు నిర్మించడం మూసి పరివాహక ప్రజలకు ప్రభుత్వం చేసే గొప్ప వరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ శివధర్మ తేజ ఈఈ సత్యనారాయణ డిఎం సత్యనారాయణ ఏఈఈ లు చంద్రశేఖర్ విక్రమ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి వల్లంబట్ల రవీందర్ సాగర్ నర్సిరెడ్డి శ్రీశైలం శ్రీను తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఘనంగా సహకార సంఘం వారోత్సవాలు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 14:** జమ్మికుంట పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా 71 వ అఖిల భారత సహకార సంఘాల వారోత్సవాలను సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ఆద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడు రంగుల సహకార జెండాను ఆయన ఆవిష్కరించి చైర్మన్ పొన్నగంటి సంపత్ మాట్లాడుతూ ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నాయని వ్యవసాయ సహకార సంఘాలు దేశంలోని మొత్తం వ్యవసాయ రుణ పంపిణీలో 36 శాతం నిర్వహిస్తున్నాయని తెలిపారు. అవసరమైన వస్తువుల సేకరణ పంపిణీలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రైతులకు పంటలకు సంబంధం లేకుండా పంట రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు సొసైటి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న కేసు గెలుపు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 14:** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలక వర్గాన్ని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ గా పుల్లూరి స్వప్న,తో పాటు పాలకవర్గ డైరెక్టర్లను నియమించింది. కొందరు హైకోర్టులో పుల్లూరి స్వప్న పై తప్పుడు దృవీకరణ పత్రాలతో హైకోర్టులో పిటిషన్ వేశారు. పుల్లూరి స్వప్న బీసీ మహిళ అని కొందరు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో హైకోర్టులో పిటిషన్ వేయగా దీనిపై స్పందించిన హైకోర్టు ప్రభుత్వాన్ని వివరణ కోరారు. తక్షణమే స్పందించిన ప్రభుత్వం మార్కెట్ శాఖ అధికారులను పూర్తి ఆధారాలతో హైకోర్టుకు సమర్పించాలని కోరారు. పుల్లూరి స్వప్న పాఠశాలలో చదివిన సర్టిఫికెట్స్ తో పాటు రెవెన్యూ అధికారులు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు, అలాగే వావిలాల లో మాదిగ రిజర్వేషన్ లో ఎంపిటిసి గా గెలిచిన ఎలక్షన్ అధికారులు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు వ్యవసాయ శాఖ పట్టా పాస్ బుక్కుల తో పాటు వివిధ రకాల ఒరిజినల్ పత్రాలను హైకోర్టులో అందజేశారు. అందులో ఉన్న పత్రాలను పరిశీలించిన జడ్జి పుల్లూరి స్వప్న బీసీ మహిళ కాదని మాదిగ కులస్థురాలుగా ధ్రువీకరణ పత్రాలు ఉండడంతో హైకోర్టు స్వప్న కు అనుకూలంగా తీర్పునిచ్చారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వేసిన కేసును హైకోర్టు కొట్టివేసింది.

## బాగా చదువుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలి...

భావి భారత నిర్మాతలు విద్యార్థులే ఎస్సై హరిప్రసాద్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 14:** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అప్పుడే పిల్లలు అన్ని రంగాల్లో ముందడుగులు వేస్తారని దేశ భావి భారత నిర్మాతలు విద్యార్థులే అని ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి అన్నారు. యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సైన్స్ ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని పిల్లలు బాగా చదువుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ చిల్డ్రన్స్ హోమ్ మీకు భద్రతగా సురక్షితంగా ఉంటుందని అన్నారు.మీరు ఎప్పుడూ ధైర్యంగా ఉండాలి,మీ అభివృద్ధికి మేము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని అన్నారు. పిల్లలు సంతోషంగా ఉండి, బాగా చదివి, జీవితంలో విజయవంతులు అవ్వాలని అన్నారు.పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎం శంకర్ గౌడ్, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ జయమ్మ,రైతు సంఘం నాయకులు స్వరాజ్యం బాబు రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శబరిమలై దీటుగా నర్సంపేటలో మండల పూజల మహోత్సవాలు







ప్రారంభమైన 24 వ (చతుర్వింశతి)మండల పూజ మహోత్సవాలు

41 రోజుల పాటు కొనసాగనున్న మహా అన్నప్రసాద కార్యక్రమాలు

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 14** :నర్సంపేట శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో సంప్రదాయ పద్ధతిలో మండల పూజల మహోత్సవాలతో మొదలుకొని మకర విలక్కు వరకు వివిధ రకాల పూజా మహోత్సవాలను కేరళ శబరిమలై తలపించే విధంగా చేయనున్నట్లు శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా తెలిపారు.గురువారం నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో 24 మండల పూజ మహోత్సవ వేడుకలను శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ట్రస్ట్ అధ్యక్షుడు సైపా సురేష్ తో పాటు కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ముందుగా గణపతి హోమం తో మొదలైన పూజలు,అయ్యప్ప స్వామికి అష్టాభిషేకాలు చేశారు. ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు ప్రధాన అర్చకుడు దేవేశ్ మిశ్రా బృందం మంత్రోచ్చారణ తో ఘనంగా సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 41 రోజుల పాటు కొనసాగనున్న మండల పూజలతో పాటు మహా అన్నప్రసాద కార్యక్రమంతో ఎంతో అందంగా వైభవంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 14 న మొదలైన మండల పూజల మహోత్సవాలు డిసెంబర్ 26 తో ముగియనున్నాయని అన్నారు. ఈనెల 15 న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతం, కార్తీక దీపోత్సవం, పడిపూజ ఉంటుందని చైర్మన్ పేర్కొన్నారు.డిసెంబర్ 3 న మహా దివ్య పడిపూజ పుష్పాభిషేకం ఉంటుందన్నారు.8 వ తేదీన ఉత్సవ బలి, క్షేత్ర బలి పల్లి వేట కార్యక్రమం నిర్వహణ ఉందని చెప్పారు. అదే నెల 9న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహంతో నర్సంపేట పట్టణంలో ఊరేగింపు తో మొదలై మాదన్న పేట మినీ ట్యాంకుబండ్ లో జల క్రీడలు అంబా ఆరాట్టు మహోత్సవం, మహా అన్నదానం కార్యక్రమం ఉంటుందని చైర్మన్ మాధవ శంకర్ గుప్తా వివరించారు. డిసెంబర్ 26 న మండల మహోత్సవాలను వివిధ పూజా కార్యక్రమాలతో నిర్వహణ చేపట్టి మండల పూజల ముగింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు చైర్మన్ తెలిపారు. అలాగే జనవరి 1వ నూతన సంవత్సరానికి పురస్కరించుకొని దేవాలయంలో పుష్పాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి మహా దివ్య పడిపూజ చేసి మహోత్సవాలను చేస్తామని చైర్మన్ పేర్కొన్నారు. నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం సుమారు 1500 మంది భక్తులు మాలా ధారణ చేస్తుంటారని ప్రస్తుతం 470 మంది మాలా ధారణ చేపట్టారని ఆయన వివరించారు. నవంబర్ 14 నుండి డిసెంబరు 26 వరకు నిర్వహించే మండల పూజ మహోత్సవాలలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అనుమతులు తో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ సింగిరి కొండ మాధవ శంకర్ తెలియజేశారు. 9 న పంబా ఆరట్టు మహోత్సవం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహిస్తారు.

**మొదలైన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం..**

నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల కాలము ఈనెల 14 నుండి 26 వరకు నిర్వహించే మండల పూజల మహోత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమానికి ఒక ప్రాముఖ్యత ఉన్నది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిరోజు అన్నప్రసాద దాతలుగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు తోట సంపత్ కుమార్ ఆలయ కమిటీ చైర్మన్ తో కలిసి అన్నప్రసాద వితరణ ప్రారంభం చేశారు.

ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు గంధం నరేందర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వర్ రావు, పబ్బా రమేశ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు శ్రీరాముల శంకరయ్య

చకిలం కృష్ణమూర్తి, తక్కళ్లపల్లి యుగంధర్ రావు, బండారు పల్లి చెంచా రావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ లు ప్రధాన కార్యదర్శిగా చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారిగా దొడ్డ రవీందర్ ఉపాధ్యక్షులుగా ఇరుకు కోటేశ్వర్ రావు, పబ్బా రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీరాముల శంకరయ్య

చకిలం కృష్ణమూర్తి తక్కళ్లపల్లి యుగంధర్ రావు బండారు పల్లి చెంచా రావు పాలకుర్తి శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీ బొద్దుల దివాకర్ వజినపల్లి శ్రీనివాస్

సహాయ కార్యదర్శిగా అనంతుల రామనారాయణ ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య మాదారపు చంద్రశేఖర్ వంగేటి గోవర్ధన్ శ్రీరాం ఈశ్వరయ్య దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేశ్ బాల్నె సర్వేశం మిడి దొడ్డి బాబు భూపతి లక్ష్మీ నారాయణ,బొద్దుల దివాకర్ వజినపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా అనంతుల రామనారాయణ,ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య మాదారపు చంద్రశేఖర్,వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేశ్ బాల్నె సర్వేశం మిడి దొడ్డి బాబు భూపతి లక్ష్మీ నారాయణ ఆలయ గురుస్వాములు బోట్ల నాగరాజు యాదగిరి, ప్రచార కమిటీ రాజేంద్రప్రసాద్ రెడ్డి బీరం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం.! దళారులకు అమ్మితే నష్టపోతాం



చిన్నపాటి చినుకు పడినా చేసిన కష్టం వృథా అవుతుంది...
వెంటనే కొనుగోలు చేయాలని రైతుల ఆవేదన

షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 14

పెబ్బేరు మండలంలో ఆయా గ్రామాల్లో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత పది రోజుల క్రితం వడ్లను రాశిగా పోసి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారు. వారం రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్, మార్కెట్ చైర్మన్ అధికారులు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నా అప్పుడు నాయకులు,అధికారులు వచ్చి కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోయారు కానీ ఇప్పటి వరకు కిలో వడ్లు కూడా కొనలేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే చాలా మంది కర్షకులు వడ్లను రాశిగా పోసి ఆరబెడుతున్నారు.వర్షం వస్తే చేతికి వచ్చిన పంట అమ్ముకునేందుకు కూడా రాదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తిష్టవేసిన దళారులు**

ధాన్యం కొనుగోలు కేంద్రం ఆలస్యం కావడంతో ఇదే అదునుగా భావించిన కొందరు దళారులు క్వింటాలుకు రూ.2,150 నుంచి రూ.2,100 వరకు కొనుగోలు చేస్తున్నారు. కేంద్రం వద్దకే లారీలను తీసుకొచ్చి వెంటనే కంటా చేసి తీసుకెళ్తున్నారు. రైతులు కూడా ఏమీ చేయలేక తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు దళారులకు అమ్ముకుంటున్నారు.

**వారం రోజులుగా ఇబ్బంది...**

పంట కోసి పది రోజుల పైనే దాటింది. ధాన్యం ఆర బెట్టి వారం రోజులు అవుతుంది. రాత్రి, పగలు మబ్బులు రావడంతో భయం అవుతుంది. ఏ సమయంలో చిన్నపాటి చినుకు పడినా చేసిన కష్టం వృథా అవుతుంది. వెంటనే కొనుగోలు కేంద్రంను ప్రారంభం చేయాలని రైతులు కోరుతున్నారు

## మరిపెడ ఆదర్శ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్





**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 14:** మరిపెడ ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ పాల్గొని ఇన్ఫోసిస్ సంస్థ సౌజన్యం తో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవ ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేసి భాధ్యత కలిగిన భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అక్తర్,పేరెంట్స్ కమిటీ చైర్మన్ గండి విష్ణు బోధన సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ షేక్ తాజుద్దిన్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమళ్ళు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్ మాజీ సర్పంచ్ పానుగోత్ రాం లాల్ సోమ్లా తండా మాజీ సర్పంచ్ కృష్ణ నాయక్ షేక్ అఫ్జల్ కారంపూడి ఉపేందర్ బోర గంగయ్య విసారపు శ్రీ పాల్ రెడ్డి,కుడితి నరసింహ రెడ్డి,అలవాల ఉపేందర్ గుండగాని వెంకన్న, దేవర శెట్టి లక్ష్మీనారాయణ, దేవర శెట్టి కృష్ణమూర్తి,ముదిరెడ్డి నరేష్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి గంధసిరి బిక్షపతి,సర్వర్ పాషా,జాటోత్ సురేష్ భాషిపంగు రవికాంత్,లెజెండ్ పర్శరాములు,చెన్నూరు మహేష్, బయ్య లింగయ్య తదితరులు ఉన్నారు...


# ప్రజల నెత్తిన భారం..

## నీటి బిల్లులపై గ్రీన్ సెస్ విధించనున్న కాంగ్రెస్ సర్కారు..!

ప్రజలపై భారం మోపేందుకు కాంగ్రెస్ సర్కారు సిద్ధమవుతున్నది. నీటి బిల్లులపై గ్రీన్ సెస్ విధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బీ ఖండే ఆ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. పర్యావరణ పరంగా ఎంతో ప్రాధాన్యం ఉన్న పశ్చిమ కనుమలను సెస్ ద్వారా వచ్చే సొత్తుతో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణాలు, నగరాల్లో నీటి బిల్లులపై రూ.2 నుంచి రూ.3 వరకు గ్రీన్ సెస్ విధించే విధంగా ఏడురోజుల్లో ప్రతిపాదనలను సమర్పించాలని కర్ణాటక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఆ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో ఆదేశించారు. పశ్చిమ కనుమలను కాపాడేందుకు గ్రీన్ సెస్‌తో నిధిని సృష్టించనున్నట్లు పేర్కొన్నారు.

పశ్చిమ కనుమలు..

పశ్చిమ కనుమలు గుజరాత్ నుంచి ప్రారంభమై.. మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, కేరళ మీదుగా తమిళనాడులోని కన్యాకుమారి వరకు 1600 కిలోమీటర్ల పొడవునా విస్తరించి ఉన్నాయి. దేశ జనాభాలో దాదాపు 24.5 కోట్ల జనాభాకు నీటివనరులను ఈ పశ్చిమ కనుమలు అందిస్తుంటాయి. కృష్ణా, గోదావరి, కావేరి నదులతో పాటు తుంగ, భద్ర, భీమా, మలప్రభ, ఘటప్రభ,




హేమావతి, కాబిని తదితర ఉప నదులకు పుట్టినిల్లు. అంతరించే ముప్పును ఎదుర్కొంటున్న జీవజాతుల జాబితాలో ఉన్న 325 జీవజాతులు ఈ పశ్చిమకనుమల్లో ఉన్నాయి. ఎంతో జీవవైవిధ్యానికి, పర్యావరణ అద్భుతాలకు పశ్చిమ కనుమలు ఆలవాలంగా నిలుస్తున్నాయి.

# వామ్మో.. మరింత విషమంగా ఢిల్లీ వాయు కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకు దిగజారుతుంది. మానవ శరీరానికి 0-50 మధ్య ఉండాల్సిన రాజధానిలో మాత్రం ఏకంగా 500 స్థాయికి దగ్గరవుతుంది. తాజాగా సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం నేడు ఆనంద్ విహార్‌లో 473, అలీపూర్‌లో 424, ఆయా నగర్‌లో 424, అశోక్ విహార్‌లో 471, ఎయిర్‌పోర్ట్‌లో 436గా ఉంది. దీంతోపాటు చాందినీ చౌక్‌లో 405, ద్వారకా సెక్టార్‌లో 457, జహంగీర్‌పురి జేఎన్ఎస్‌లో 470, జెఎన్ఎస్‌లో 412, నరేలాలో 440, నెహ్రూ నగర్‌లో 462గా నమోదైంది.

**అనేక ప్రాంతాల్లో**

దీన్ని బట్టి ఢిల్లీలో గాలి నాణ్యత ఎంత ప్రాణాంతక స్థాయికి చేరుకుందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఆయా ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. గాలి నాణ్యత మళ్లీ 'తీవ్ర' స్థాయికి చేరుకోవడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. శ్వాసకోశ రోగులకు ఢిల్లీ గాలి మరింత ఇబ్బందిగా మారింది. ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 దాటడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**వరుసగా 14 రోజులు**

గురువారం ఉదయం పట్‌పర్‌గంజ్‌లో 472, ఓఖ్లా ఫేజ్ 2లో 441, పంజాబీ బాగ్‌లో 459, ఆర్‌కే పురంలో 457, పూసాలో 408, రోహిణిలో 453, షాదీపూర్‌లో 430, వజీర్‌పూర్‌లో 467, సోనియా విహార్‌లో 448, సోనియా విహార్‌లో 448గా ఉంది. %జూజదీ% ప్రకారం తీవ్రమైన గాలి నాణ్యత సూచిక 401-500 ఆరోగ్యకరమైన వ్యక్తులలో కూడా శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుందని హెచ్చరించారు. ఢిల్లీ గాలిలో ప్రధాన కాలుష్య కారకాలు %ూవీ% 2.5 నుంచి %ూవీ% 10 స్థాయిల వరకు చాలా ఎక్కువగా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం వరకు వరుసగా 14 రోజుల పాటు గాలి నాణ్యత 'చాలా పేలవమైన' కేటగిరీలో ఉంది.

ప్రధాన కారణం

ఢిల్లీ కాలుష్యానికి ప్రధాన కారణం వాహనాల నుంచి వెలువడే పొగ అని చెబుతున్నారు. ఇది ఢిల్లీలో దాదాపు 13.3%గా



ఉంది. మరోవైపు పొరుగు రాష్ట్రాలలో పంట తర్వాత వరి కుప్పలు తగులబెట్టడం వంటి వాటి వాళ్ల కూడా పరిస్థితి మరింత దిగజారింది. దీని ఫలితంగా నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. ఈరోజు కూడా ఢిల్లీలో పొగమంచు కురిసే అవకాశం ఉంది. దీంతోపాటు గాలి వేగం తక్కువగా ఉండడం వల్ల కాలుష్య స్థాయి తగ్గడం లేదని అంటున్నారు. వాతావరణ శాఖ ప్రకారం హిమాలయ ప్రాంతంలో క్రియాశీల పశ్చిమ డిస్ట్రబెన్స్ కూడా ఈ పరిస్థితికి కారణమైందని నిపుణులు చెబుతున్నారు. దీంతో గాలి దిశ పశ్చిమం నుంచి తూర్పుగా మారిందన్నారు.

**12 గంటలకు కనిపించని రోడ్లు**

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో వాతావరణం రోజు రోజుకూ అధ్వానంగా మారుతోంది. గాలి నాణ్యత పడిపోతోంది. చలికాలం నేపథ్యంలో వాయు కాలుష్యం పెరిగింది. మరోవైపు పొరుగ రాష్ట్రాల నుంచి వస్తున్న పొగ రాజధానిని కమ్మేస్తోంది. తాజాగా బుధవారం అత్యంత అధ్వాన స్థాయికి గాలి నాణ్యత పడిపోయింది. ఏక్యూఐ 400 కన్నా ఎక్కువగా నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. గుర్‌గ్రామ్, నోయిడాలోనూ వాతావరణం అధ్వానంగా మారింది. దట్టమైన పొగ కారణంగా గాలి నాణ్యత పడిపోయింది. వాయి కాలుష్యం, దట్టమైన పొగ కారణంగా ఉదయం 12 గంటలకు కూడా ఢిల్లీలో రోడ్లు కనిపించడం లేదు. వాహనదారులు లైట్లు వేసుకునే వెళ్తున్నారు. ఇక పొగ కారణంగా విమానాలు కూడా టేకాఫ్ అయ్యే పరిస్థితి లేదు. దీంతో విమానాల రాకపోకలకు అంతరాకం కలుగుతోంది. ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం దేశ రాజధానికి వెళ్లే కొన్ని విమానాలను దారి మళ్లించింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం, ఉదయం 5.30 గంటలకు చాలాదట్టమైన పొగమంచు ఏర్పడటం ప్రారంభించింది, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) మంగళవారం సాయంత్రం 316 నుంచి బుధవారం ఉదయం 370కి దిగజారింది. రాజధాని ప్రాంతంలోని అనేక ప్రాంతాలలో 300 కంటే ఎక్కువ నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం, అయా నగర్, ఆనంద్ విహార్, ఢిల్లీ యూనివర్శిటీ నార్త్ క్యాంపస్‌లు బుధవారం నాడు 400 కంటే ఎక్కువ గాలి నాణ్యతతో నగరంలో అధ్వాన్నమైన గాలి నాణ్యతను నమోదు చేశాయి. ఇది తీవ్రమైన కేటగిరీ కిందకు వస్తుంది. ఏక్యూఐ 300 కంటే ఎక్కువ ఉన్న ఇతర ప్రాంతాలలో ఆనంద్ విహార్, ఏక్యూఐ 396, జహంగీర్‌పురి, 389, ఐఎఐ ఎయిర్‌పోర్ట్ 368లో నమోదు చేసింది. ఇక నోయిడా, గురుగ్రామ్‌లోనూ బుధవారం గాలి నాణ్యత పడిపోయింది. పొరుగున ఉన్న పంజాబ్, హరియాణా రాష్ట్రాల నుంచి వస్తున్న దట్టమైన పొగ కారణంగా వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. ఉష్ణోగ్రతలు సాధారణంగా నమోదవుతున్నా గాలి నాణ్యత దెబ్బతింటోంది. పొగ మంచు కారణంగా బుధవారం నోయిడా, గుర్‌గ్రామ్ ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారు. రెండు నగరాల్లో ఏక్యూఐ 260కిపైనే నమోదైంది. ఇది వృద్ధులు, పిల్లలకు ఇబ్బందిగా మారింది. శ్వాస కోస సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఢిల్లీలో అయితే ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా మారింది. చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచిస్తోంది.

# పాకిస్తాన్‌లో పెట్రో బాంబు

**లాహోర్ :** పాకిస్థాన్ ద్రవ్యోల్బణం బంధంలోకి జారిపోతున్నట్లు కనిపిస్తోంది. ఇది అక్కడ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. మరికొద్ది రోజుల్లో పెట్రోల్, హైస్పీడ్ డీజిల్ (హెచ్ఎస్‌డి) ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని పాక్ మీడియా ఇటీవల పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరగడం, పెట్రోల్‌పై దిగుమతి ప్రీమియం కారణంగా లీటరుకు రూ.4 నుంచి రూ.5 వరకు ధరలు పెరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్, హెచ్ఎస్‌డి ధరలు బ్యారెల్‌కు సుమారు 1.7డాలర్లు, 4.4డాలర్ల మేర పెరిగాయి. ఇది కాకుండా, పెట్రోల్‌పై దిగుమతి ప్రీమియం బ్యారెల్‌కు దాదాపు 1డాలర్ పెరిగి బ్యారెల్‌కు 9.80డాలర్లకి చేరుకుంది. అయితే హెచ్ఎస్డీలో ఈ ప్రీమియం బ్యారెల్‌కు 5డాలర్ల స్థాయిలో స్థిరంగా ఉంది. అంతకుముందు అక్టోబర్ 31న ప్రభుత్వం పెట్రోల్ ధరలను రూ.3.85, హైస్పీడ్ డీజిల్ ధరలను లీటరుకు రూ.1.35 పెంచింది. ఇప్పుడు ఈ కొత్త మార్పు తర్వాత, పెట్రోల్, హెచ్ఎస్‌డి ధరలు మళ్లీ లీటరుకు రూ.4, రూ.5 పెరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలు ధర బ్యారెల్‌కు 77.2 డాలర్లకు చేరగా, అంతకుముందు బ్యారెల్‌కు 75.6 డాలర్లుగా ఉంది. అదేవిధంగా, హెచ్ఎస్‌డి ధర బ్యారెల్‌కు 88డాలర్ల నుండి 83.6డాలర్లకు చేరింది. రూపాయి మారకం విలువలో స్వల్ప మార్పు కూడా ఉంది. దీని కారణంగా దిగుమతి చేసుకున్న చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. పెట్రోలు ప్రధానంగా ప్రైవేట్ వాహనాలు, చిన్న వాహనాలు, రిక్షాలు, ద్విచక్ర వాహనాలలో ఉపయోగించబడుతుంది. ఇంధన ధరల పెరుగుదల



మధ్యతరగతి, పేద తరగతి ప్రజల బడ్జెట్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. మరోవైపు, హెవీ వెహికల్స్, రైళ్లు, ట్రక్కులు, బస్సులు, ట్రాక్టర్లు, ట్యూబ్‌వెల్‌లు, థ్రెషర్‌ల వంటి వ్యవసాయ ఇంజిన్‌లలో హెచ్ఎస్ డీ ఉపయోగించబడుతుంది. దీని ధర పెరగడం మూలనా ఇది కూరగాయల ధరలను కూడా పెంచుతుంది. ఒక్కసారి పాకిస్తాన్ ద్రవ్యోల్బణం బరిలోకి ప్రవేశిస్తుంది. పెట్రోల్, హెచ్ఎస్‌డి ప్రభుత్వానికి ముఖ్యమైన ఆదాయ వనరులు. వారి నెలవారీ విక్రయాలు 7 లక్షల నుంచి 8 లక్షల టన్నులు ఉండగా, కిరోసిన్ డిమాండ్ 10,000 టన్నులకు మాత్రమే పరిమితమైంది. పెట్రోలు, హెచ్ఎస్‌డి ధరలు పెరగడం సాధారణ ప్రజలపై ఒత్తిడిని మాత్రమే కాకుండా, పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఇది రైతుల నుండి రవాణా రంగానికి ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపుతుంది.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 14:** భారత తొలి ప్రధాని దివంగత జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణ వేణి పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలను బోధించారు. పలువురు దేశ జాతీయ నాయకుల వేషధారణలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ... విలువలతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులంతా భావితరాలకు వారి తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫారుక్ రామకృష్ణ,హరీష్ ,పిఈటి అనిల్,తిరుమలేష్,పద్మ,శశికళ,సల్మా,ప్రవళిక,తేజ,జ్యోతి,మానస,మహాలక్ష్మి,అంకిని, కల్పన మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## బుధరావు పేట హైస్కూల్ లో "మాక్ ఎలక్షన్ "

**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 14** :జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండలం బుధరావుపేట హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు 'మాక్ ఎలక్షన్' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా హాజరైన ఎంఇఓ శ్రీదేవి ఎస్సై సిహెచ్ రఘుపతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రజా ప్రతినిధి ని రహస్య ఓటింగ్ ద్వారా ఎన్నుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఓటు అనే ఆయుధంతో మంచి ప్రజా ప్రతినిధిని ,ప్రజాసేవకుడిని ఎన్నుకోవచ్చునన్నారు. ఓటు హక్కు గల ప్రతి యువకుడు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజా స్వామ్య వ్యవస్థ ఓటు హక్కు వినియోగం పట్ల అవగాహన కోసం మాక్ ఎలక్షన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బాలలకు పౌష్టికాహారం అందించాలి

**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 14:** నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బాలలకు పండ్లను పంపిణీ




చేశారు. జవహర్ లాల్ నెహ్రూ జయంతి జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు పెద్ది రాజు మాట్లాడుతూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి బాలలందరికీ పౌష్టికాహారం అందాలని అభిప్రాయపడ్డారు. అందుకు సంఘమిత్ర నేడు పండ్ల పంపిణీ చేపట్టడం అభినందనీయమన్నారు. సంఘమిత్ర సభ్యులు ప్రశాంత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలంటే బాల్యంలో పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని విద్య, వైద్య సదుపాయాలు సక్రమంగా సమకూర్చాలని అన్నారు. బాలలంతా జంక్ ఫుడ్స్ కి దూరం ఉండి పౌష్టికాహారమైన పండ్లు కూరగాయలు పప్పు దినుసులు తదితర ఆహార పదార్థాలను సరిగ్గా తీసుకున్నప్పుడే వారిలో శారీరక, మానసిక పెరుగుదల సమానంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ శ్రీనివాస్ సంఘమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ పరీక్షల షెడ్యూల్‌పై విద్యార్థులు నిరసన

**లక్నో:** ఉద్యోగ పరీక్షల షెడ్యూల్‌పై విద్యార్థులు మండిపడ్డారు. ఒకే రోజు, ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో నిరసన చేపట్టారు. దీంతో విద్యార్థులను అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ప్రొవిన్షియల్ సివిల్ సర్వీస్ (పీసీఎస్) ప్రిలిమ్స్ ఎగ్జామ్ డిసెంబరు 7, 8 తేదీల్లో ఉదయం 9.30 నుంచి 11.30, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 వరకు రెండు షిఫ్టుల్లో నిర్వహించనున్నట్లు ఆ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అలాగే రివ్యూ, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ పోస్టుల భర్తీ పరీక్షను డిసెంబరు 22, 23 తేదీల్లో రెండు షిఫ్టుల్లో నిర్వహిస్తామని పేర్కొంది. అభ్యర్థుల ప్రయోజనంతోపాటు, అవకతవకలకు అవకాశం లేని కేంద్రాల్లో ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తామని కమిషన్ వెల్లడించింది.ల కాగా, ఈ ఉద్యోగ పరీక్షలను రెండు రోజుల్లో, రెండు షిఫ్టుల్లో నిర్వహించడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పేపర్ లీక్ అయ్యే అవకాశాలు ఎక్కువని ఆరోపించారు. ఈ నేపథ్యంలో పరీక్షలను ఒక రోజు, ఒక షిఫ్ట్‌లోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గురువారం ఉదయం ప్రయాగ్‌రాజ్‌లోని ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద విద్యార్థులు భారీగా నిరసన చేపట్టారు. పోలీసులతో ఘర్షణకు దిగారు. బారికేడ్లను తొలగించి ముందుకెళ్లేందుకు ప్రయత్నించారు. మరోవైపు కమిషన్ కార్యాలయం వద్ద విధ్వంసానికి పాల్పడిన 12 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇప్పుడు విద్యార్థుల ఇళ్లను బుల్డోజర్‌తో సీఎం యోగి కూల్చివేస్తారా? అని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. అయితే విద్యార్థుల ఆందోళనతో ప్రభుత్వం దిగి వచ్చింది. సామరస్యపూర్వక పరిష్కారాన్ని యోచించాలని డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు సమావేశమయ్యారు. విద్యార్థుల ఆందోళనపై చర్చిస్తున్నారు. పరిష్కార మార్గాలపై సమాలోచనలు చేస్తున్నారు.

## విచారణకు స్వీకరించలేం

**ఇంటర్నెట్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం వాట్సాప్‌ను నిషేధించేలా మార్గదర్శకాలు జారీ చేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈ పిల్‌ను విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కేరళకు చెందిన ఓమన్‌కుట్టన్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఈ పిల్ దాఖలు చేశారు. ఐటీ చట్టం - 2021 మార్గదర్శకాలకు కట్టుబడని వాట్సాప్‌పై నిషేధం విధించాలని కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com